పార్క్ కబ్జా!

- ప్లే స్కూల్ నిర్వహణ
- ఉద్యానవనం బయటే సేదతీరాల్సిన దుస్థితి



పార్కులోకి ప్రవేశం లేక బయటే సేదదీరుతున్న సీనియర్ సిటిజన్లు



పార్కు లోపల సంక్షేమ భవనంలో నిర్వహిస్తున్న ప్లే స్కూల్



పార్కు గేటుకు వేసి ఉన్న తాళం

పెదగంట్యాడ: ఇప్పటి వరకు కొండలను కబ్జా చేసేవాళ్లని చూశాం.. గెడ్డ స్థలాలను ఆక్రమించుకున్న వారిని చూశాం.. అక్కడ అక్రమంగా షెడ్డు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారి చూశాం.. కానీ ఓ వ్యక్తి ఇప్పుడు ఓ అడుగు ముందుకేశాడు.. ఏకంగా పబ్లిక్ పార్క్‌ను దర్జాగా కబ్జా చేసేశాడు. అందులో పాఠశాల ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేస్తున్నాడు. అంతేకాకుండా ఈ ప్రాంతంలోని ప్రజలు పార్కులోకి వెళ్లకుండా గేటుకు తాళాలు వేసేస్తున్నాడు.

విషయం ఏంటంటే.. జీవీఎంసీ 65వ వార్డు పరిధిలోని వికాస్‌నగర్‌లో జీవీఎంసీ పార్కు ఉంది. అందులో వికాస్‌నగర్ సంక్షేమ భవనం ఉంది. ఆ భవనం పునరుద్ధరణ కోసం 2023 అక్టోబర్‌లో రూ.37.65లక్షలు కేటాయించారు. ఈ మేరకు అప్పటి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, నాటి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆ పనులకు శంకుస్థాపన చేశారు. ఆపై ఆ భవన పునరుద్ధరణతో పాటు పార్కులో మొక్కలు వేశారు. పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన ఆట పరికాలు ఏర్పాటు చేశారు. పెద్దలు కూర్చుని సేదతీరేందుకు అనువుగా బెంచీలు వేశారు. ఆపై పార్కు ప్రహరీ చుట్టూ అందమైన బొమ్మలు వేయించారు. పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు ఆహ్లాదాన్ని పంచేలా మొక్కలు వేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి రోజూ ఉదయం సాయంత్రం వేళల్లో పిల్లలు, పెద్దలు ఆ పార్కులో గడిపేవారు. పిల్లలు ఆట వస్తులతో ఆటలాడుతూ ఉల్లాసంగా ఉంటే.. సీనియర్ సిటిజన్లు బెంచీలపై కూర్చుని సేద తీరేవారు. ఈ క్రమంలో ఆ పార్కుపై ఓ వ్యక్తి కన్ను పడింది. అనుకున్నదే తడవుగా అందులో పాగా వేశాడు.. పార్కులో ఉన్న సామాజిక భవనంలో పాఠశాల ఏర్పాటు చేశాడు. బయట కనిపించే విధంగా 'రెయిన్ బో ప్లే స్కూల్' అంటూ బోర్డు ఏర్పాటు చేశాడు. ఆపై పార్కులోకి ఇతరులు ఎవ్వరూ రాకుండా గేటుకు తాళాలు వేస్తున్నాడు. రోజూ ఉదయం సాయంత్రం వేళల్లో పార్కు వచ్చే సీనియర్ సిటిజన్లు గేటు తాళాలు వేసి ఉండడంతో బయటే అలా గడిపి వెళ్లిపోతున్నారు. అయితే వారంతా ఆ భవనాన్ని లీజుకు ఇచ్చేశారేమోనని అనుకుంటున్నారు. దీనిపై జీవీఎంసీ జోనల్ కమిషనర్ శేషాద్రిని వివరణ కోరగా తనకు సంబంధం లేదని ఏసీపీని అడగండని చెప్పడం విశేషం.

యూటీఎఫ్ తాత్కాలిక కార్యవర్గం ఏర్పాటు



ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గం

గాజువాక: యూటీఎఫ్ గాజువాక మండల శాఖ తాత్కాలిక కార్యవర్గాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఇమంది ప్రసాద్, సుబ్బారావు నూకరాజు, గౌరవాధ్యక్షుడిగా కట్టిపోగు మురళీకృష్ణ, సహ అధ్యక్షులుగా మహ్మద్ అబ్దుల్ హక్, బి.సుగుణ, వి.ఎస్తేరు రాణి, కోశాధికారిగా ఎస్‌వీ శ్రీనివాస్‌తోపాటు ఆరుగురిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా, మరో ఆరుగురిని మండల శాఖ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంపొందించేందుకు, పాఠశాలలను కాపాడుకొనేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ, డీఏలను ప్రకటించాలని, ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న పొజిషన్ ఐడీలు క్రియేట్ చేసి జూన్, జులై నెలల జీతాలు ఆగస్టు ఒకటిన చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు టి.అప్పారావు, సింహాచలం, ఎస్.విజయ్ కుమార్, ఎస్.వి.వి.ప్రసాద్, లక్ష్మీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

హిందీ భాష అభివృద్ధికి సమష్టి కృషి



టోలిక్ సమావేశంలో ప్రసంగిస్తున్న స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ పాండే

ఉక్కునగరం: జాతీయ భాష హిందీ అభివృద్ధికి సమష్టి కృషి అవసరమని స్టీల్‌ప్లాంట్ ఇన్‌చార్జి సీఎండీ, టోలిక్ చైర్మన్ అజిత్ కుమార్ సక్సేనా అన్నారు. స్టీల్‌ప్లాంట్ నాగార్జున హాలులో శుక్రవారం జరిగిన 17వ టౌన్ అఫీషియల్ లాంగ్వేజ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ (టోలిక్) సమావేశంలో ఆయన ప్రసంగించారు. హిందీ అమలుకు నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా హిందీ అభివృద్ధికిచర్యలు తీసుకుంటున్న వివిధ సంస్థలు, అధికారులకు రాజభాష గౌరవ్ సమ్మాన్ అవార్డులు ప్రదానం చేశారు. స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) డాక్టర్ ఎస్.సి. పాండే మాట్లాడుతూ జాతి నిర్మాణంలో హిందీ పాత్ర కీలకమన్నారు. అంతకు ముందు కేంద్ర హోం మంత్రిత్వశాఖ అనుబంధ అధికార భాషా శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిర్బాన్ కుమార్ బిశ్వాస్ హిందీ అమలుకు వివిధ సంస్థలు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. కార్యక్రమంలో భాగంగా టోలిక్ అధికార మ్యాగజైన్ 'వికాస ధార'ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేంద్ర అధికార భాషా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రిటా త్రివేది, టోలిక్ సభ్యులు ఎం. మధుసూదనరావు, వై. చంద్రశేఖర్, మెంబర్ సెక్రటరీ ప్రభాకర్ మనోహర్ దివేచ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్‌లో టిడ్కో గృహాల అప్పగింత



సమావేశంలో మాట్లాడుతున్న టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్

పెదగంట్యాడ: ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి స్థాయిలో టిడ్కో గృహాలను అందుబాటులోకి తీసుకువస్తామని టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ చెప్పారు. జీవీఎంసీ 77వ వార్డు పరిధిలోని పాలవలస గ్రామంలో నిర్మించిన టిడ్కో గృహాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. టిడ్కో గృహాల నిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు వాటికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందిస్తామని పేర్కొన్నారు. బ్యాంక్ వాయిదాలను చెల్లించాలంటూ బ్యాంకుల నుంచి ఒత్తిడి చేస్తున్నారని లబ్ధదారుల తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. అయితే లబ్ధిదారులు ఎవరూ బ్యాంక్ రుణాలు చెల్లించవద్దని ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, వార్డు కార్పొరేటర్ సూర్యకుమారి, నాయకులు కాకిబాబు, నక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని నర్సింగ్ కాలేజీలను సీజ్ చేయాలని ధర్నా



కళాశాల ప్రాంగణంలో ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

గాజువాక: షీలానగర్‌లో విద్యార్థులను వేధిస్తున్న నర్సింగ్ కళాశాల గుర్తింపును రద్దు చేయడంతోపాటు అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మరో పది నర్సింగ్ కళాశాలలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను వేధిస్తున్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆ సంఘం నాయకులు జి.ఫణీంద్ర కుమార్, యు.నాగరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా ఒకే భవనంలో రకరకాల పేర్లతో పది నర్సింగ్ కళాశాలలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సంవత్సరాల తరబడి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నారన్నారు. డీఎంహెచ్‌వో పర్యవేక్షణ లోపం కారణంగానే ఇది చోటుచేసుకుందని ఆరోపించారు. అనుమతులు లేకపోయినా ఆ పది కళాశాలలకు అడ్మిషన్లను తీసుకొని విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి కళాశాలలను సీజ్ చేసి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బి.బాబ్జి, జె.అభిషేక్, ఆదర్శ్, శివరాజ్ కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌క్లబ్ వార్షికోత్సవాలు ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, క్లబ్ కార్యవర్గ సభ్యులు

ఉక్కునగరం: ఉక్కు అధికారుల మానసిక ఉల్లాస కేంద్రం (స్టీల్‌క్లబ్) వార్షికోత్సవాలను శుక్రవారం స్టీల్‌క్లబ్ అధ్యక్షుడు ఎం.ఎం. రావు సతీమణి జె.వి. వెంకటరమా, కార్యదర్శి పెంటకోట రామకృష్ణ సతీమణి వెంకట లక్ష్మి, కార్యవర్గ సభ్యుల సతీమణులు పూర్ణ శ్రీలత, జ్యోతి, మాలాశ్రీ, పద్మ, వి. విన్నమ్మలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నిర్వహించిన మెగా బంపర్ హౌసీ విజేతలకు బహుమతులు అందజేశారు. 250 మంది క్లబ్ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎం.ఎం. రావు, కార్యదర్శి పెంటకోట రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి వై. రవికుమార్‌తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

చెట్లు తొలగించడంపై నిరసన



నిరసన తెలియజేస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 86వ వార్డులోని రాయల్‌చెరువు చుట్టూ ఉన్న చెట్లు నరకడంపై వాకర్స్ అసోసియేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు చెరువు వద్ద శుక్రవారం సంఘం సభ్యులు తమ నిరసన తెలిపారు. చెరువు చట్టూ 15 ఏళ్లగా చెట్ల పెంచుతున్నామని చెప్పారు. సుమారు 3500కి పైగా చెట్లు నాటగా అవి ఇప్పుడు వృక్షాలుగా మారాయన్నారు. అటువంటి చెట్లను నరికివేయడం పద్ధతి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది తమ ఉనికి కాపాడుకోవడానికే కరెంటు స్తంభాలకు అడ్డుగా ఉన్నాయని పెద్ద పెద్ద చెట్లను నరకివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఇటువంటి చర్యలు విడనాడి చెట్ల పెంపకానికి సహాయపడాలని సంఘ సభ్యులు బి.ఎల్లాజీ,వెంకట రమణ, రామచంద్రదాస్, హనుమంతురావు తదితరులు డిమాండ్ చేశారు.

భెల్ కార్మికులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

గాజువాక: భెల్ కార్మికులకు ప్లాంట్ పెర్‌ఫార్మెన్స్ పేమెంట్, స్పెషల్ ఇన్సెంటివ్ కింద రూ.30 వేలు చెల్లించేందుకు నిర్ణయించినట్టు బీహెచ్‌ఈఎల్ విశాఖపట్నం ప్రొగ్రెసివ్ ఫ్రంట్ నాయకులు జి.టి.పి.ప్రకాష్, సీతన్న నాయుడు తెలిపారు. భెల్ జాయింట్ కమిటీ ఫెడరేషన్ నాయకులతో ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. ఈ ఇన్సెంటివ్ ఈనెల జీతంతో రూ.15వేలు, దీపావళి సమయంలో రూ.15వేలు చెల్లిస్తారన్నారు. కరోనా సమయంలో నిలిపివేసిన లేట్ నైట్ స్నాక్ అలవెన్స్, ఓటీ చెల్లింపులు, భవిష్యత్ ప్లాంట్ పెర్‌ఫార్మెన్స్ చెల్లించడానికి ఒక కొత్త ఫార్ములాను నిర్ణయించడానికి సబ్ కమిటీలను వేసి ఆయా కమిటీల్లో చర్చించిన అనంతరం నిర్ణయించాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి, సీఐటీయూ అఖిలభారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్‌తోపాటు ఇతర నాయకులకు, భెల్ సీఎండీ సదాశివమూర్తి సమక్షంలో ఈ నిర్ణయం జరిగినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రొగ్రెసివ్ ఫ్రంట్ నాయకులు ఎస్.జగన్నాథరావు, పి.ఆనంద్ కుమార్, కె.నారపరెడ్డి, వారాడ ఆనందరావు, మురళీశ్వరరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

విమల విద్యాలయాన్ని ప్రారంభించలేం

స్పష్టం చేసిన పాఠశాల కరస్పాండెంట్

ఉక్కునగరం: విశాఖ విమల విద్యాలయాన్ని నడిపించటానికి స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం రాతపూర్వకంగా అంగీకారం ఇవ్వకపోవడంతో ఈ ఏడాది పాఠశాలను ప్రారంభించలేక పోతున్నామని కరస్పాండెంట్ పులికాల్ తెలిపారు. పాఠశాల తెరిచే అంశంపై తాము ఆర్‌సీఎం సొసైటీ తరఫున న్యాయస్థానాన్ని ఆశ్రయించామన్నారు. అయితే ఈనెల 15న కోర్టు ఉత్తర్వులు వస్తాయని ఆశించామన్నారు. న్యాయస్థానం ఈనెల 30కి వాయిదా వేసిందని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం హామీ ఇవ్వనందున జిల్లా విద్యాశాఖాధికారి నుంచి గుర్తింపు పత్రం పొందలేక పోయామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలను తెరవలేక పోతున్నామని శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని విద్యా సంవత్సరం కోల్పోకుండా పిల్లల విషయంలో తగు నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలు



నిత్యావసర సరకులు అందిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పెదమడకకు చెందిన నిరుపేద కుటుంబానికి ఇందల రవి, కియాన్స్‌రాజు నెలకు సరిపడా బియ్యం, ఇతర వంట దినుసులు, నూనె, పప్పులు ఇతర సామగ్రి అందించారు. కార్యక్రమంలో సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుదే సుశీలా గజేంద్రరావు, సలహాదారు పట్టా రామ అప్పారావు మాట్లాడుతూ వృథా ఖర్చు చేయకుండా ఇలాంటి నిరుపేదలకు అన్నం పెట్టే కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో శీరంశెట్టి గోవిందరావు, లక్కరాజు రాము, పిల్లా శ్రీనివాస్, బొండా ఈశ్వరరావు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్ పైనుంచి పడి యువకుడి మృతి



అక్బర్‌అలీ మృతదేహం

గాజువాక: అపార్ట్‌మెంట్ పైనుంచి పడి ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. గాజువాక పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బళ్లారి ప్రాంతానికి చెందిన అక్బర్ అలీ (24) ఇటీవల ఇక్కడికి వచ్చాడు. గురువారం అర్ధరాత్రి పోర్టు రోడ్‌లోని ఒక అపార్ట్‌మెంట్ పైనుంచి పడి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్టు పోలీసులు తెలిపారు. అలీ ఎలా పడిపోయాడో దర్యాప్తు చేస్తున్నామని, మృతుని కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాత కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

కోడివ్యర్థాల వ్యవహారంపై విచారణకు వినతి



సీఐ పార్థసారథికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు

గాజువాక: కోడివ్యర్థాల తరలింపు విషయంలో వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఆయన గాజువాక సీఐ పార్థసారథికి వినతి పత్రం సమర్పించారు. ఈనెల 5న గాజువాక ప్రాంతంలో కోడి వ్యర్థాలు లోడ్ చేసుకొని అనధికారికంగా వ్యాను తిరగడంతో తాను పట్టుకొని అధికారుల సమక్షంలో స్థానిక డంపింగ్ యార్డులో పెట్టించానన్నారు. అయితే తన పేరును ప్రస్తావించి రాజకీయ భవిష్యత్తుకు, వ్యక్తిగత జీవితానికి భంగం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. కోడి వ్యర్థాలతో పట్టుకున్న వ్యాన్ డ్రైవర్‌ను, వారి వెనుక ఉండి నడిపిస్తున్నవారిని విచారించి నిజాలను రాబట్టాలని కోరారు. ఈ విషయంపై ఇప్పటికే తాను జీవీఎంసీ కమిషనర్, విశాఖ నగర మేయర్‌కు ఫిర్యాదు చేశానన్నారు.

పవర్‌గ్రిడ్ ఉద్యోగిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

అగనంపూడి: కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన పవర్ గ్రిడ్ ఉద్యోగి అమిత్ యాదవ్‌పై దాడిచేసి దారుణంగా చితకబాదిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ యాదవ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు యలమంచిలి అప్పారావు డిమాండ్ చేశారు. సోలార్ ఎనర్జీ జోన్ కోసం నిర్మాణపనులు జరుగుతున్న సమయంలో ప్రభాకర్‌రెడ్డి తన అనుచరులతో ఇంజినీర్లపై మూకుమ్మడి దాడికి పాల్పడ్డారని, అమిత్ యాదవ్‌ను కిడ్నాప్ చేసి చితకబాది రోడ్డుపక్కన పడేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION): AT GAJUWAKA

I.P.No.05 OF 2025

BETWEEN:

1. Varanasi Sri Hari son of Seetharamayya, residing at D.No.20-7-60, R.H.Colony, Siddeswaram, Ward No-51, Peda Gantyada, Visakhapatnam -530044.
2. Varanasi Manikanta son of Sri Hari, rest – do- ...Petitioners

AND

1. Gondesi Kanaka Rao S/o late Muthyalu, residing at D.No.21-14-13, Peda Korada, Pedagantyada, Visakhapatnam-44.
2. Gondesi Satya Rao, S/o late Muthyalu, residing at beside Gondesi Kanaka Rao, Peda Korada, Pedagantyada, Visakhapatnam-44.
3. Bugatha Achutha Rao, S/o Late Koteswara Rao, D.No.60-21-23, Prakash Nagar, Malkapuram, Visakhapatnam-11. (Urban)
4. Gembali Satyanarayana, S/o Late Ramulu, residing at D.No.14-29-2, B.C.Road, Vikas Nagar, Gajuwaka,Visakhapatnam-26.
5. Kothakota Venkata Rao, Son of late Janardhana Rao, C/o.Venkateswara Medicals, Main Road, Pedagantyada, Nellimukku, Visakhapatnam-44.
6. Dudi Ravi, son of late Sankara Rao, D.No.14-44/3, Pedagantyada, Goddavanipalem, Visakhapatnam-44.
7. Pitta Nageswara Rao, Son of late Appanna, D.No.20-13-16, R.H.Colony, Neelimukku, Pedagantyada,Visakhapatnam-44.
8. Pitta Kanakamahalakshmi, W/o.Pitta Nageswara Rao, D.No.20-13-16, R.H.Colony, Neelimukku, Pedagantyada, Visakhapatnam-44.
9. Munakala Rajitha, W/o Pitta Nanda Kishore Reddy, D.No.20-13-16, R.H.Colony, Neelimukku, Pedagantyada, Visakhapatnam-44.
10. Rinku Kumari, W/o Pitta Narendra Reddy, D.No.20-13-16, R.H.Colony, Neelimukku, Pedagantyada, Visakhapatnam-44.
11. Paala Venkata Laxmi, W/o Paala Prasad, D.No.20-13-11/1, back side of Bhoolokareddy House, Pedagantyada, Nellimukku, Visakhapatnam-44.
12. Gondesi Vijaya, residing at 20-13-11, Pedagantyada, Nellimukku, Visakhapatnam-44.
13. Duda Venkata Trinadha Reddy, D.No.18-35-1/6/1, Balacheruvu, Pedagantyada, Visakhapatnam-44.
14. B.V.Krishna Prasad, C/o.Jupiter Furnitures, D.No.10-10-13, Main Road, opp. Mangalagiri Complex, Gajuwaka, Visakhapatnam-26.
15. Avupati Sankara Rao, C/o.Srilakshmi Enterprises,D.No.10-5-5, Kailash Nagar, Kanithi Road, Old Gajuwaka, Visakhapatnam-26
16. Tatikonda Jagdeesh, D.No.26-3-140, Nadupuru, backside Krishna Temple, Pedagantyada, Visakhapatnam-44.
17. Dumpala Kesava Rao, MIG-II-B-142, Vinayak Nagar, VUDA Colony, Gajuwaka, Visakhapatnam-26.
18. Surabathula Srinivasa Rao, C/o.MAA Dharmana Motors, Anakapalle
19. Seram Krishna, C/o.Venkata Krishna Generals, Main road, Pedagantyada, Visakhapatnam-44.
20. Anakapalli Dileep Prasad son of late Veerbhadrudu, D.No.25-3-146, Peda Nadupuru, Pedagantyada, Visakhapatnam-44
21. Paras Rajpurohit, C/o.Rishab lights, Near B.C.Road, New Gajuwaka, Visakhapatnam-26.
22. Kothakota Sai Kumar, D.No.3-42, Main Veedhi, Buruga, Veerangatam, Parvathipuram Mandal, Vizianagaram.
23. Tippala Babu Rao,, D.No.20-2-25, Siddeswaram, 75th ward, beside Samajika Building, Pedagantyada, Visakhapatnam-44.
24. Nolli Tata Rao, Road No.7, Ward No.50, Bhanoji Thota, Jhansi Laxmibhai & Defence Road, Gajuwaka-26.
25. Nolli Srinivasa Rao, S/o.Nolli Tata Rao Road No.7, Ward No.50, Bhanoji Thota, Jhansi Laxmibhai & Defence Road, Gajuwaka, Visakhapatnam-26.
26. Naramsetti Sriram Murthy, S/o.late Manmadha Rao, C/o.Cheppal Bandi, Near Kumar Shirts, Opp.Sri Kanya, Theatre, Main Road, Gajuwaka-26.
27. Nammi Ramana, Ward No.75, Beside Samajika Bhavan, Nellimukku, Pedagantyada, Visakhapatnam-44.
28. Sankara Rao Nooka Das, C/o.Swathi tiffins & fast food centre, near Nellimukku, Pedagantyada, Visakhapatnam-44.
29. Muddurthi Sree Rama Murthy, C/o.Sri Pentamamba Books & Stationery, near Nellimukku, Pedagantyada, Visakhapatnam-44.
30. Tadi Narasimha Murthy, C/o.SMS Refriegeration, Opp. Meeseva, Vadlapudi, Visakhapatnam-46.
31. Nelli Madhava Rao, Pan Shop Beside New Port Police Station, Pedagantyada, Visakhapatnam-44.
32. Pilla Jagadeesh, D.No. 10-6-56/2, Kailash Nagar, Gajuwaka, Visakhapatnam-26.
33. Varanasi Srinivasa Rao, son of late Seetharamaiah, Pan Shop, C/o. Jyothi Medicals, Opp. Fruits Business, Main Road, Pedagantyada, Visakhapatnam-44.
34. Patnana Suresh, son of Prasad, Pan Shop, Plot No.203, Tirumala Residency, Indira Nagar, Narasanaapeta, Srikakulam District-532421.
35. Kanni Mohan, son of late Soma Raju, D.N,o.14-3-6/3A, Bhanoji Thota, B.C.Road, New Gajuwaka, Visakhapatnam-26.
36. Kothakota Bhavani, wife of Bharat Kumar, , D.No.3-42, Main Veedi, Buruga, Veeraghatam, Paravathipuram Mandal, Vizianagaram District -532460.
37. Kavali Jayaram, Maruthi OG Cell Point, R.H.Colony, Main Road, Pedagantyada, Visakhapatnam-44.
38. Pilla Appa Rao, Juice Shop, Main Road, Nellimukku, Opp. Sivalayam, Beside Bengali Sweets, Pedagantyada, Visakhapatnam-44.
39. Jami Gopal Krishna, D.No. 20-7-28, R.H.Colony, Pedagantyada, Visakhapatnam-44.
40. Adari Kanta Rao, , Nellimuku, Main Road, Opp. Yelleti Rama Rao House, Pedagantyada, Visakhapatnam-44.
41. Somalapuri Ramesh, Coconut Business, Main Road, Near SVN Sweets, Pedagantyada, Visakhapatnam-44.
42. Eannetti Mallesh Rao, fruits Business, Main Road, Junction, Pedagantyada, Visakhapatnam-44.
43. Gorle Laxman, I.T.SEZ, Symbios Technology, Rushikonda, Visakhapatnam-45. ...Respondents

NOTICE

The public is hereby informed that the above named petitioners i.e., 1. Sri. Varanasi Sri Hari son of Seetharamayya and 2. Sri. Varanasi Manikanta son of Sri Hari, residing at D.No.20-7-60, R.H.Colony, Siddeswaram, Ward No-51, Peda Gantyada, Visakhapatnam -530044, filed above Insolvency Petition No.5 of 2025 against the Sri Gondesi Kanaka Rao and 42 others on the file of Hon'ble Principal Civil Judge. (Senior Division), at Gajuwaka, Visakhapatnam, so public is hereby informed that if any person who have interest or any objections can be raised in the above matter to appear before the Hon'ble Court on 04.08.2025 at 10.30 a.m. and to file objections for the claim, in person or through Advocate, failing which, the Hon'ble Court will decide the same in your absence and proceed for further hearing.

(BY ORDER OF THE HONOURABLE COURT)

BHAMIDIPATI RAMESH BABU, Advocate
NEELI AMARAVATHI, Advocate
D.No.11-49/14, Ayyapanagar, Kommadi Junction,Near N.H-16/5, Madhurawada Post, Visakhapatnam-530048, Andhra Pradesh. Mob. No.9849234984 & 9542567989

క్లుప్తంగా

శాకంబరిగా విజయ దుర్గాదేవి



శాకంబరి అలంకరణలో విజయ దుర్గాదేవి

పెదగంట్యాడ: ఆషాడమాసం సందర్భంగా జీవీఎంసీ 75వ వార్డు పరిధిలోని కండిపల్లి వీధిలో కొలువుదీరిన విజయదుర్గాదేవి శుక్రవారం శాకంబరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఆలయ అర్చకుడు రమేష్ శర్మ,ఈశ్వర్ శర్మ విశేష పూజలు చేశారు. వారు మాట్లాడుతూ అమ్మవారిని శాకంబరిగా అలంకరిస్తే సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. భక్తులకు మజ్జిగ, ప్రసాద వితరణ చేశారు, కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు విప్పల దుర్యోదన, లక్ష్మి, ప్రతినిధులు వెంకటేశ్వరరావు, త్రినాథరావు, తమ్మయ్యరెడ్డి, కండిపిల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.50వేల విరాళం



ఆలయ కమిటీ ప్రతినిధులకు నగదు అందజేస్తున్న ధర్మాల శ్రీనివాసరావు

పెదగంట్యాడ: ఆలయాల అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని 64వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ధర్మాల శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 75వ వార్డు ముసలినాయుడుపాలెంలో ఇటీవల నిర్మించిన వంశీకృష్ణ ఆలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం ఆలయానికి పెయింటింగ్ నిమిత్తం రూ.50 వేలు ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ధర్మాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి సూచనల మేరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మెడికల్ రంగంలో అపారమైన అవకాశాలు



మాట్లాడుతున్న ఐబీఎస్‌సీ సైంటిస్ట్ నరేష్‌కుమార్

అగనంపూడి: మెడికల్ టెక్నాలజీ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని ఐబీఎస్‌సీ సైంటిస్ట్ నరేష్‌కుమార్ అన్నారు. ఏపీ మెడ్‌టెక్ జోన్ సహకారంతో విజ్ఞాన్ ఇంజినీరింగ్, ఫార్మా కళాశాలల విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మెడికల్ టెక్నాలజీ రంగంలో వస్తున్న వినూత్న మార్పుల గురించి వివరించారు. మార్కెటింగ్ హెడ్ మినాల్ మర్వానా, స్ట్రాటజిక్ పార్టనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మేకిన్ ఇండియా ద్వారా తయారవుతున్న డివైజ్‌లు అద్భుతాలు సృష్టిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె.సుధాకర్, రెక్టార్ వి.మధుసూదనరావు, కళాశాల ట్రైనింగ్ అండ్ రిక్రూట్‌మెంట్ అధిపతి బోడే ప్రసాద్ పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి చర్యలు



ఆశ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరిస్తున్న డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు

సీతంపేట: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి(డీఎంహెచ్‌వో) డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఆశా కార్యకర్తల నుంచి వినతులు తీసుకుని, తమ స్థాయిలో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని, రాష్ట్ర స్థాయిలో ఉన్న సమస్యలు వారికి పంపిస్తామని తెలిపారు. పనిచేసే చోట ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలన్న ఉద్దేశంతో ఆశ గ్రీవెన్స్ మీటింగ్‌ను ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీపీహెచ్‌ఎన్‌వో ఎం.సత్యవతి, డీసీఎం మణికుమారి పాల్గొన్నారు.